సన్మానం



ఆల్విన్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్‌లోని రిషి ఇనిస్టిట్యూషన్‌లో చదువుతున్న విద్యార్థినులు మహారాష్ట్ర, షిర్డీలో జరిగిన గేమ్ 38వ జూనియర్ నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో టగ్ ఆఫ్ వార్‌లో మూడవ బహుమతి కాంస్యాన్ని సాధించారు. ఈ సందర్భంగా వారిని కళాశాలలో కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు మెడల్స్‌తో బహూకరించి, సన్మానించారు. కార్యక్రమంలో కార్యదర్శి రాజశ్రీ, అకాడమిక్ డైరెక్టర్ మాధవిలతా, ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మందిర ముఖద్వారం పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రవీందర్ రెడ్డి

బాలానగర్: బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫిరోజ్‌గూడలో శ్రీ ప్రసన్న రామ హనుమాన్ మందిర ముఖద్వారం పనులను గురువారం కార్పొటర్ ఆవుల రవీందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎడ్ల ప్రభాకర్‌రెడ్డి, దేవులపల్లి కృష్ణమూర్తి, ఎర్ర మహేష్, శశి, చంద్రమౌళి, మల్లికార్జున్, ఎం. సుధాకర్, దిట్టకవి గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత



కూకట్‌పల్లి: బాలానగర్ డివిజన్ రాజు కాలనీకి చెందిన రాసమల్ల అనసూయకు రూ.4 లక్షల ఎల్‌వోసీ మంజూరైంది. బాధిత కుటుంబానికి గొట్టిముక్కల వెంకటేశ్వరావుతో కలిసి టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ ఎల్‌వోసీని అందజేశారు. పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, కొప్పిశెట్టి దినేష్, సాధు ప్రతాప్ రెడ్డి, గంధం రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

బాలానగర్: బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం గురువారం లభ్యమైంది. సీఐ నర్సింహరాజు వివరాల ప్రకారం.. భిక్షాటన చేస్తూ జీవనం సాగించే వ్యక్తి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అక్కడికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించారు. పంచనామా నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుడి ఒంటిపై నల్లటి ప్యాంటు, నీలి రంగు షర్ట్ ధరించి ఉన్నాడు. సుమారు 45 నుంచి 50 ఏళ్ల వయస్సు గల వ్యక్తిగా నిర్ధారించారు. ఈ మేరకు బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సెల్లార్‌లో వరద నీరు లేకుండా చర్యలు తీసుకోవాలి

ఆల్విన్‌కాలనీ: అపార్ట్‌మెంట్ సెల్లార్‌లలో వరద నీరు లేకుండా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు అన్నారు. గురువారం హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని భాగ్యనగర్ కాలనీ పద్మావతి ప్లాజా, కేపీ బేకరి రోడ్డులో భారీ వర్షాలకు అపార్టుమెంట్‌లో సెల్లార్‌లో నీరు నిలవడంతో సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అపార్టుమెంట్ సెల్లార్ మునిగిపోకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, ఎస్ఆర్‌పీ సత్యనారాయణ, వాటర్‌వర్క్స్ సూపర్‌వైజర్ నరేంద్ర, హైడ్రా సూపర్ వైజర్ పృథ్వీ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

టిఫిన్ సెంటర్ నిర్వాహకుడికి జరిమానా

కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని 7వ ఫేజ్ టిఫిన్ సెంటర్ నిర్వాహకుడికి గురువారం జీహెచ్‌ఎంసీ మూసాపేట సర్కిల్ అధికారులు రూ.10 వేల జరిమానా విధించారు. కేపీహెచ్‌బీ డివిజన్ పరిధిలోని ఇందు ప్రాజెక్టుకు వెళ్లే దారిలో రోడ్డు పక్కన ఏర్పాటు చేస్తున్న టిఫిన్ సెంటర్ వ్యర్థాలను, చెత్తా చెదారాన్ని ఇష్టారాజ్యంగా రోడ్డు పక్కన పారబోస్తున్నారు. దీంతో స్థానికుల ఫిర్యాదు మేరకు అధికారులు తనిఖీ చేసి జరిమానా విధించారు.



కూకట్‌పల్లి డివిజన్ వినాయకుడి పూజలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ సత్యనారాయణ



ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో నిర్వహించిన పూజలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ తదితరులు



సుమిత్రనగర్‌లో నిర్వహించిన పూజలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు తదితరులు



మూసాపేటలో వినాయక చవితి సందర్భంగా పూజలో పాల్గొన్న భక్తులు

కొలువుదీరిన గణనాథులు

నవరాత్రి ఉత్సవాలు షురూ

కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలో వినాయక నవరాత్రి వేడుకలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యేలు, కార్పొరేటర్‌లు, పలు పార్టీల నాయకులు వినాయక మండపాలను దర్శించుకొని గణేష్ మహారాజ్‌కు ప్రత్యేక పూజలు చేశారు. పలువురు మట్టివినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు.

కూకట్‌పల్లి



తులసినగర్‌లో నిర్వహించిన పూజలో పాల్గొన్న భక్తులు



గాంధీ హైట్స్‌లో .. పీఏసీ చైర్మన్ గాంధీ తదితరులు



మూసాపేటలో నవయువక యూత్ ఆధ్వర్యంలో..



అంబేద్కర్ నగర్ గణనాథుడి పూజలో పాల్గొన్న భక్తులు



శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో ..



జేఎన్‌టీయూలో వినాయక చవితి వేడుకల్లో నాయకులు, విద్యార్థులు



పూజలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు తదితరులు



వినాయకుడి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్



కేపీహెచ్‌బీ 4వ ఫేజ్ వెంచర్-2లో..

వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

ఆల్విన్‌కాలనీ: భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని పాపమ్మ కాలనీలో డ్రైనేజీ నీరు రోడ్లపై పొంగిపొర్లడంతో గురువారం పాపమ్మ బస్తీలో పర్యటించి డ్రైనేజీలను పరిశీలించారు. అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. భారీ వర్షాలతో ఎటువంటి సమస్య వచ్చినా, సంబంధిత అధికారులకు, కార్పొరేటర్ కార్యాలయంలో కానీ సంప్రదించాలని తెలిపారు. అదే విధంగా వర్షాలతో దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాలపై అధికారులు దృష్టి పెట్టాలని, జీహెచ్‌ఎంసీ, మాన్‌సూన్, హైడ్రా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో శివరాజ్‌గౌడ్, పాపమ్మ, రాంచందర్, వేలు, రాము, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



డ్రైనేజీని పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ తదితరులు

నిండుకుండలా హస్మత్‌పేట బోయిన్ చెరువు



ఓల్డ్ బోయిన్‌పల్లి : ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ హస్మత్‌పేట బోయిన్ చెరువు నిండుకుండల మారింది. గతంలో మంచినీటి చెరువుగా వెలుగొందిన బోయిన్ చెరువు మురికినీటి మాయంగా తయారైన విషయం తెలిసిందే. చెరువు కొత్త శోభను సంతరించుకుని ఈ రోజు జలకళతో నిండుగా కనిపిస్తుండటంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వినాయక చవితి ముందు రోజు నుంచి కురుస్తున్న వర్షాలకు ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరద నీటి ఉధృతికి చెరువు స్వరూపం పూర్తిగా మారిపోయింది. చెరువు మొత్తం నీటితో కళకళలాడుతుంది. ఒకపక్క వినాయక నిమజ్జనం కోసం ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతుండటం, మరోపక్క చెరువు నిండు కుండలా మారడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

హెచ్‌సీయూ-ఏఆర్‌సీఐ ఒప్పందం

రాయదుర్గం: హెచ్‌సీయూలో పరిశోధన, బోధన, శిక్షణ, ఆవిష్కరణలలో సహకారాన్ని మరింత బలోపేతం చేయడానికి గురువారం హెచ్‌సీయూ- ఏఆర్‌సీఐ (హైదరాబాద్‌కు చెందిన ఇంటర్నేషనల్ అడ్వాన్డ్స్ రీసెర్చ్ సెంటర్ ఫర్ పౌడర్ మెటలర్జీ అండ్ న్యూ మెటీరియల్స్)మధ్య ఒప్పందం కుదిరింది. దీంతో ఇరు సంస్థల ప్రతినిధులు గచ్చిబౌలి లోని హెచ్‌సీయూ క్యాంపస్‌లో ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఆర్‌సీఐ డైరెక్టర్ డాక్టర్ ఆర్ విజయ్, హెచ్‌సీయూ రిజిస్ట్రార్ డాక్టర్ దేవేష్‌నిగమ్ సంతకాలు చేశారు. ముఖ్యంగా ఉమ్మడి పరిశోధన, అభివృద్ధి ప్రాజెక్టులను చేపట్టడం, ఎంటెక్, పీహెచ్‌డీ విద్యార్థుల ఇంటర్న్‌షిప్‌లు, పరిశోధన అవకాశాలను అందించడం, వనరుల భాగస్వామ్యాన్ని సులభతరం చేయడం, ఉమ్మడి ప్రచురణలు, పేటెంట్లు తదితర అంశాలపై ఇరు సంస్థలు దృష్టి సారిస్తాయి. ఈ సందర్భంగా రెండు సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ ఈ భాగస్వామ్యంతో భారతదేశ ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలువురు స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ జే గౌతమ్, హెచ్‌సీయూ ఆర్ అండ్ డీ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్ఎల్ సబత్, ప్రొఫెసర్లు వివిఎస్ఎస్ శ్రీకాంత్, కెవి రాజులపలి, జి అప్పారావు, డాక్టర్ బాలాజీ పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణ మహోత్సవం

మూసాపేట: మూసాపేట డివిజన్ గాంధీ బొమ్మ వద్ద రేణుకా ఎల్లమ్మ గుడి వీధిలో శ్రీ సిద్ధి బుద్ధి సమేత వరసిద్ధి వినాయక స్వామి కల్యాణ మహోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. గణపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్, తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ మెంబర్ కాందాడి జ్యోత్స్న శివారెడ్డి, కాంగ్రెస్ సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కోట నీలిమ, గాయకుడు నల్గొండ గద్దర్, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ నాయకులు నవీన్ యాదవ్, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ వి. ఉషాకిరణ్, లక్ష్మీపేట్ చిన్నారావు, సప్పిడి భాస్కర్, శేరి సతీష్‌రెడ్డి, తూము వేణు, ఎండి నయిమ్, గణపతి కమిటి సభ్యులు తూము మోని, సాయి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు శ్రీనాథ్

సుభాష్‌నగర్: యూనివర్సిటీ యాజమాన్యం అండదండలతోనే విద్యార్థులు మత్తు మందుకు బానిసలుగా మారుతున్నారని, యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు శ్రీనాథ్ అన్నారు. బహదూర్‌పల్లిలోని మహీంద్ర యూనివర్సిటీలో మాదక ద్రవ్యాలతో విద్యార్థులు పట్టుబడిన సందర్భంగా గురువారం యూనివర్సిటీ ఎదుట ఆందోళన చేపట్టారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహీంద్రా యూనివర్సిటీ లాంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలో ఇలాంటి ఘటన జరగడం సిగ్గుచేటన్నారు. యాజమాన్యం విద్యార్థులపై సరైన నిఘా పెట్టకపోవడం, కేవలం ఫీజుల వసూళ్లకే పరిమితం కావడం ఆందోళన కలిగించే విషయమని అన్నారు. క్యాంపస్‌లో జరుగుతున్న డ్రగ్స్ దందాను రాష్ట్ర ప్రభుత్వ ఈగల్ టీమ్ గుర్తించే వరకు యాజమాన్యం గుర్తించకపోవడం దారుణమన్నారు. సమగ్ర విచారణ జరిపి బాధ్యులపైయ చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి విభాగ కన్వీనర్ నగేష్, జిల్లా కన్వీనర్ మృత్యుంజయ, మహానగర సంయుక్త కార్యదర్శులు భారత్, వర్ధు, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక కేంద్రం ఇన్‌స్పెక్టర్ జగన్‌మోహన్

మూసాపేట: కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కూకట్‌పల్లి అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ జగన్‌మోహన్ మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఫైర్ సేఫ్టీని ఉపయోగించి మంటలను అదుపులోకి తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అదృశ్యం



దాసరి వెంకటేశ్వర్లు

కేపీహెచ్‌బీకాలనీ: ఊరికి వస్తామంటూ తండ్రికి ఫోన్ చేసి చెప్పిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఊరికి వెళ్లకుండా, ఉద్యోగానికి వెళ్లకుండా కనిపించకుండా పోయిన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల ఎర్రగూడూరుకు చెందిన దాసరి చిన్న రామయ్య కుమారుడు దాసరి వెంకటేశ్వర్లు (28) కేపీహెచ్‌బీ కాలనీలోని మంజీర మెజిస్టిక్ గ్లోబ్ లైన్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. స్థానికంగా ఉన్న హాస్టల్‌లో నివాసం ఉంటున్నాడు. ఈ నెల 24న తండ్రికి ఫోన్ చేసి 26 నాడు ఇంటికి వస్తున్నట్లు చెప్పాడు. 25న అతను పని చేసే కంపెనీ హెచ్ఆర్ చిన్న రామయ్యకు ఫోన్ చేసి వెంకటేశ్వర్లు కంపెనీకి రాలేదని, ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వస్తున్నదని తెలిపాడు. దీంతో చిన్న రామయ్య సైతం వెంకటేశ్వర్లుకు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. అతని కోసం ఎంత వెతికిచా ఆచూకీ దొరకలేదు. దీంతో కేపీహెచ్‌బీ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రైతు బజార్‌లో కూరగాయల ధరలు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి రైతు బజార్‌లో కూరగాయల ధరలు గురువారం 1కి లోకి ఈ విధంగా ఉన్నాయి. టమాట రూ.29, వంకాయ రూ.23, బెండకాయ రూ.45, పచ్చిమిర్చి రూ.35, బజ్జీమిర్చి రూ.45, కాకరకాయ రూ.23, బీరకాయ రూ.35, క్యాబేజి రూ.12, బీన్స్ రూ.60, క్యారెట్ రూ.40, గోబిపువ్వు రూ.25, దొండకాయ రూ.35, చిక్కుడుకాయ రూ.45, గోరుచిక్కుడు రూ.28, బీట్‌రూట్ రూ.21, క్యాప్సికం రూ.41, ఆలుగడ్డ రూ.41, కీరా రూ.18, దోసకాయ రూ.16, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.28, కంద రూ.40, ఉల్లిపొరక రూ.28, ఉల్లిగడ్డ రూ.24, మామిడికాయ 15 నుంచి 20, అరటికాయ 10 నుంచి 12, చామగడ్డ 23, ముల్లంగి 6 నుంచి 8, చిలగడ దుంప 45, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 16 నుంచి 20, మునగకాయలు 4 నుంచి 5, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండుమిర్చి రూ.160, అల్లం రూ.120, వెల్లుల్లి రూ.160, చింతపండు 160, పండుమిర్చి రూ.80, ఉసిరి రూ.105, కరివేపాకు రూ.60, పల్లికాయ రూ.60 ఉన్నాయి.

'ఇళ్లు లేని పేదలకు 100 గజాల స్థలం ఇవ్వాలి '

సాక్షి మేడ్చల్ జిల్లా: గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సొంతిల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం 100 గజాల స్థలం కేటాయించాలని ఎంపీ ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మేడ్చల్ కలెక్టరేట్ వద్ద గురువారం నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉప్పల్ మండలంలోని జైపూర్ కాలనీ నాగోల్ దగ్గర పత్తులగూడ గ్రామంలో దాదాపు 2 వేల మంది కూలీలు చేసుకునే పేద ప్రజలు అసంఘటిత కార్మికులు గుడిసెలు వేసుకుజీవనం సాగిస్తున్నారని వారందరికీ ఇండ్ల పట్టాలివ్వాలన్నారు. అలాగే ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారం గ్రామంలో ప్రభుత్వ స్థలం సర్వే నంబర్ 66లో భూమి కేటాయించి, పట్టాలు ఇచ్చారు కానీ పొజిషన్ ఇవ్వలేదన్నారు. మహానగరంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందిన పేద ప్రజలు ఇంటి అద్దెలు చెల్లించలేక బతుకు భారమై జీవిస్తుంటే ప్రజాపాలన పేరుతో ప్రభుత్వం కోట్ల రూపాయల ప్రభుత్వ భూములను అమ్ముకుంటూ రాష్ట్రాన్ని దోపిడీ చేస్తుందని మండిపడ్డారు. బాకి రవి, ములుగు నవీన్, సోమయ్య, ఉప్పలయ్య, వెంకన్న, అయ్యన్న, ముర్తయ్య పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో ఉద్యోగులకు క్రీడా పోటీలు

సాక్షి మేడ్చల్ జిల్లా: జాతీయ క్రీడా దినోత్సవంలో భాగంగా మేజర్ ధ్యాన్ చంద్ హాకీ లెజెండ్ జయంతిని పురస్కరించుకుని మేడ్చల్ కలెక్టరేట్ లో ఉద్యోగులకు వాలీబాల్, రన్నింగ్, చెస్, టగ్ ఆఫ్ వార్, క్రికెట్, మ్యూజికల్ చైర్, క్యారం బోర్డు వంటి క్రీడా పోటీలను జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ గురువారం నిర్వహించింది. ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా హాజరై మాట్లాడుతూ.. క్రీడా స్ఫూర్తిని ఉద్యోగంలో కూడా పాటిస్తే మెరుగైన సేవలు అందించగలరన్నారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, జిల్లా స్పోర్ట్స్ అధికారి జీవీ.గోపాల్ రావు, వివిధ శాఖల అధికారులు, ఏఓ రామ్మోహన్ రావు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.